


# కర్మభూమి

యం. ఉమామహేశ్వరరావు

సాయంత్రం అయిదు గంట లయింది. రాం కోవెల ప్రక్కనే ఉన్న గంగరావి చెట్టు మీద నుంచి చల్లటి గాలులు వీస్తున్నాయి. రాం కోవెలకు ఎదురుగా సుమారు ఒక నూరు గజాల దూరంలో బద్రీ నారాయణ కట్టిన ఒక కటకటాల మందిరం కనిపిస్తుంది. ఆ మందిరంలో ఒక ప్రక్క మహాత్మా గాంధి విగ్రహం నిలబడి ఉంది. చేతిలోని సిమెంట్ కర్ర విరిగి పోతే దాని స్థానే వెదురు కర్ర కొత్త రంగు పులిమి ఈ మధ్యనే టెంపరరీగా అమర్చడం కూడా జరిగింది.

ఆ మందిరం మెట్ల మీద ఒక కాలు విరిగిపోయిన బద్రీ నారాయణ కూర్చుని రాంకోవెల వేపుగా చూస్తున్నాడు. రాం కోవెల అరుగు మీద వేసిన పొడువాటి బెంచీ బల్లమీద విలాసంగా కూర్చుని జేబులోంచి పొగాకు చుట్ట తీశాడు నరసయ్య నాయుడు. బద్రీ నారాయణ కళ్ళకు నరసయ్య నాయుడు వెలిగించు కుంటున్న చుట్ట కనిపించింది. నిప్పు రవ్వలు చిప్పిల్లిన కళ్ళల్లో మెరిసి క్షణకాలంలో మళ్ళీ మాయ మయ్యాయి.

నరసయ్య నాయుడు ఎడంవేపు వింపుని చూస్తున్నాడు శింగన్న. శింగన్న వెనకాలే చేతులు కట్టుకుని సూరీడు నించుని చూస్తున్నాడు. బల్ల కివతల వేపుగా బారికోడు తవిటయ్య వినయంగానిలబడు న్నాడు. అక్కడ జరుగుతున్న తంతు బద్రీ నారాయణ ఆసక్తితో తిలకిస్తున్నాడు.

నరసయ్య నాయుడు చుట్ట అంటించుకుని నోట్లోని ఉమ్మును తుపుక్కున వూస్తూ తల తిప్పి శింగన్న వేపు చూశాడు. "ఇప్పుడు సెప్పరా శింగన్నా! ఏటి కత?!"

విలాసంగా పొగ పీలుస్తూ అన్నాడు నాయుడు

శింగన్న కాస్త ముందుకు జరిగాడు.

"అదికాదు నాయుడు బాబూ: మీ రిండలో కొత్త న్యాయం సూచ్చెప్పాల. ముందూ ఏ కా అలో సెంచిగాని ఏదీ సెప్పేకండి."

ఆగి, నాయుడు ముఖంలోకి చూశాడు శింగన్న.

"అసలేటి కతో?! ... అగునేటో? సెప్పకుండ ముందే రామేణం ఎందుకురా?!" విసుక్కున్నాడు నాయుడు.

శింగన్న ఆ విసుగుకు కాస్త జంకి మెల్లిగా చూశాడు. పలచగా ఉన్నారు జనం. ఆ పల్లె టూర్లో ఆ వేళప్పుడు జనం పలచగా ఉండకపోతే, రద్దీగా ఉండటం చాల అరుదు.

శింగన్న నోరు పెగిలింది చివరకు.

"మీ సిన్న నాయుడుగోరి గురించే బాబూ!"

ఆ మాటలకు ఉలిక్కిపడ్డట్లయింది నాయుడికి.

మా సిన్న నాయుడా?! ఆశ్చర్యపోతూ అన్నాడు.

"అవును, బాబూ! ఆ బాబుగురించే నండీ ..." వినయంగా చెప్పేడు శింగన్న.

"సెప్పు! అసలేటి కత?!" అమాయకంగా ఏమీ తెలీనట్లు అడుగుతున్న నాయుణ్ణి తినేసేలా చూస్తున్నాడు సూరీడు.

"ఆ బాబు ఆగడాలు మా జోరు గున్నాయి బాబూ! పేదోళ్ల బతుకులంతె సిల్ల పెంకుల్లా సూత్తన్నారు. ఏవన్నా అంతే సాలు, కులంతక్కువోళ్లు అని అంతరుగాని, నీతి వున్నోడికి కులం గోత్రం ఎందుకండి?"

శింగన్న మాటలకు నాయుడికి చివుక్కుమం దొళ్ళు.

"ఇంతకీ యిసయం ఏటో సెప్పకుండా ఏ టీ ఎదవకబుర్లు?" చిరాగ్గా అన్నాడు నాయుడు.

"నాను సెపతా నోరె ... నువ్వుండు కుసింత సేపు ..." శింగన్న వెనకాల నుంచి ముందుకు వస్తూ అన్నాడు సూరీడు.

అప్పుడప్పుడే మొలుస్తున్నమీసం, వళ్లగా రాటు దేలిన కండలు తిరిగిన ఒళ్ళు. వయస్సేమో పాతిక లోపే ఉంటాయి. ముందుకు వస్తున్న సూరీడుని ఆపేశాడు శింగన్న. నాయుడివేపు చూస్తూ అన్నాడు.

"ఇందులో దాసేదేవీ నేదుండి మా ఎంకడి కూతురు నేదూ? ఇందేశమ్మ, అది నిన్న పొద్దే పేట తవురి సేను కాడ నుంచి ఎలిపోత్తుంటే మీ సిన్న నాయుడుగోరూ ... సెయ్యట్టుకుని .." ఇక చెప్పలేక ఆగాడు శింగన్న.

నాయుడికి విషయం అర్థమైంది. ఆరిపోయిన చుట్టను వెలిగించుకుంటూ అన్నాడు:

"అయి తేటయినాది రా?!"

ఆ మాటకు మండిందొళ్ళు సూరీడుకు.

"ఏటయినాదా ఏటే అవ్వనేదు. అందుకే మీతో సెపతన్నాం. మాం ఎర్రి ఎదవలం కాదుండి ... కుసింతమానం, మరేదా మాకూ ఆ బగమంతుడు రాసేడు. ఏటే అవకముందే కుసింత మీ సిన్న దొర గార్ని దార్లో ఎట్టాలండి. నేకపోతే .."

పౌరుషంగా ఆగాడు సూరీడు.

"నే పెతె నీకెట్టేత్తవురా సెంజికొడక్కానా?!"

ఢిగ్గున బల్లమీంచి లేచాడు నాయుడు.

"ఏరా! నా పెన్నోడు నాటి నుంచోళ్ల పేరి తక్కువగ ఉంటుం. ఆది అంత న్యాయం గట్టా వున్నోడు. ఎర్రి నాగమ్మల్లారా! ఆడేటి? ఆడు గాడు, దాన్ని పెయ్యట్టు కొడుపేటి? నీకు మతులు పోయుం డాలి. పల్లు పోయి బాసనే వుంచుకుండ్రోయ్!!" అంటూ ఫకాల్న నవ్వేడు నాయుడు.

"అంగ నమ్మకాల్ని ఎదుర్లి నేసేసి నవ్వకండి. దాసుకోండి. మేమూ నిజాలే సెప్పే రోజొత్తే మీ రిప్పుడేం జేత్తరో సూడాం మేమూనూ ..."

రోషంగా పలికాడు సూరీడు.

నాయుడికి ఒళ్ళు మండింది. "ఏట్రా? పూరు కుంతుందొబె తెగ నీలుగుతున్నావు. ఒరే ... జాగర్త. నాలిక సర్సగా దిగాలా, సేరీయంచేగలన్న."

వాతావరణం రాను రాను వేడిని పుంజుకుంటోంది. వచ్చి నాన సూర్యుడు ఎర్రటి ఎరుపుతో అస్తమిస్తున్నాడు. నలిపొద్దు రేఖలు చీకట్లను ఆక్రమించ సాగాయి.

సూరీడు ఆగలేదు.

"సేరీయంచేద్దరుగాని ... సన్న సిన్న నాయుడు గోంగని, వోంగని నా సిరాన, నా బతుకులమీద పెట్టేత్తే; సేరీ యంచేది మీరు కాదు, మేము ..."

చేతిలోకి చాపాటి కర్రతో నేలమీద బలంగా గాదేడు.

"శెబాస్ సూరీడా!! మొగోడివిరా!!"

కటకటాల మందిరం మెట్ల మీద వున్న బద్రీ నారాయణ గొంతులోంచి ఆవేశంగా వచ్చిందా మాట.

"ఇన్నాళ్ళకి మన్ల గుడిసోరికి మొగోడు దొరికాడు గద్రా సింహాచలం! నాయుడుగోర్ని ఎదర గొట్టేసి గోరు సమాధి చేత్తన్నాడు."

బద్రీనారాయణ నవ్వు ఆనందంతో ఉద్రేకంత రాగుతోంది. సింహాచలం నోరు తెరిచాడు.

"కాని, నువ్వు మాత్రం మొగోడి కింద రావొద్దే! నీ యంత సంటోడు లేడు కూడాను!"

నిశ్చేష్టుడై ఆ మాటలకు అలానే నిల్చుండి పోయాడు బద్రీ నారాయణ. కళ్ళల్లో తిరిగిన నీళ్ళు బలంలా కిందకి రాలిపడ్డాయి.

"ఇవ్వన సింహాచలం ... నేను మొగోణ్ణే గాదు. నేనే నిజంగా మొగోణ్ణైతే ఆ యేల... ఆయేలే అది సావు కళ్ళారా సూసుండేవాణ్ణి" గొణుక్కున్నాడు.

పూర్తిగా చీకటి పడిపోయింది. రాంకోవెల అరుగు మీద సజ్జై కేండేలు ఒక్క వెలిగించాడు మున్సయ్య షావుకారు. వెలుతురు ఏటా సమ్మకుంది.

సింహాచలం పలికిన పలుకులు సూటిగా సరాసరి గుండెల్ని నాటేశాయి. మరిచిపోదా మనుకుంటున్న గతాన్ని కొంటె కాలం గుర్తు చేస్తున్నా ఆగుతూ వస్తున్నాడు. కానీ ...

గతం ... గతం ఒక్కసారి కళ్ళముందు కదిలింది.

సరిగ్గా పన్నెండేళ్ళ క్రితం మాట.

"సాటారిజాను చెవిపోయిరా బద్రీ ... పట్నం ఎళ్ళి బాగుసేయించి రావాల నువ్వు."

పెద్దింటోని సొటారుసు చూపిస్తూ అంటున్న సుబ్బయ్య నాయుడు వేపు ఆశ్చర్యంగా చూశాడు బద్రీ నారాయణ.

"నేను ఆకుసంది తడిపేయసాని అందరే చెప్పేరు. సుమస్సుల్ని ఎట్టే సేం. నేను లేకపోతే ...?"

ఆ మాటకు ఫకాల్న నవ్వేడు నాయుడు.

"ఒక్కటి బద్రీ ... సుసిల్ది నా కోడి, నా ఇంటి వేపొతే ... సంగతి సెప్పుకుంటే. ఏటి నువ్వు రాకపోతే పన్లు ఆగిపోతయేటి? ఏవ్వో జరిగిపోతయి. నువ్వు మాత్రం ఎళ్ళి బాగు సేయించుకొని రావేరా..." అంటున్న నాయుడిని చూస్తూ కాటి కెంకాయలా తల ఊపేశాడు. రాత్రి ఇంజను దిప్పి ఎడ్లబండిలో ఏసుకొని పట్నం బయల్దేరాడు.

బద్రీ నారాయణ ఆలోచనలను భంగం చేస్తూ



ఫోటో — బి. ఏ. రెడ్డి

దూరంగా రాంకోవెల దగ్గర కేకలు వినిపించాయి.

రాంకోవెల అరుగు మీద నాయుడు చిందులు వేస్తున్నాడు.

"ఒరే. ఎదవల్లారా. ఏటి? నా మీదకే తిరగబడతన్నారు? మీకు పోయే కాలం బాగా వచ్చింది. మిమ్మల్ని అనీ నాబం నేదు. అడుక్కుని తినే ఎదవల్ని ఎక్కడుంచాలో తెలీని ఆ గవర్నమెంటోడిది మొదటి తప్పు. ఆ ఎనకాల ఆళ్ళూ మనుసులేనోయ్ అంటూ మోత మోయించేడం రెండో తప్పు. మరేదగా ఎళ్ళిపొండి. . ."

ఆ మాటలకు బద్రీ నారాయణ ఒళ్ళు మండి పోయింది. 'అవును ఆ రోజూ ఇలాగే పేల్నాడీ నాయుడు. ఆ యేల నేను పెద్ద సవట ఎదవనై పోయి ఎళ్ళిపోయాను. ఆ యేల ఏం జరిగింది?. . .' మళ్ళీ గతం కదిలింది.

ఫక్కుమని నవ్వుతూ వాలు కుర్చీలో విలాసంగా కూర్చుని బద్రీ నారాయణ వేపు చూశాడు నాయుడు. బద్రీ నారాయణ కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

"ఒరే. ఎదవ కానా. పెళ్ళాం సచ్చిందని ఏడుత్తవు గాని, మరో పెళ్ళాం ఒత్తదని నవ్వవేంరా? దాని సావు అది సత్తే అలాగ బెంగెట్టుకుంతవు గాని, పోతే పోనీరా. సుబ్బరంగా మల్లా పెళ్ళి జేస్కో. ఈ సారి కొత్తంత వయసులో దాన్ని సూడరేయ్."

బద్రీ నారాయణ ముఖం మాడి పోయిందా మాటలకు. "అది అగ్గంటుకుని కాలి సచ్చిపోయి నే నేడుత్త వుంటే మీ కేటి బాబూ సరాసకాలు? నా మాళ్ళే లేనప్పుడు అగ్గి దేవుడు దాన్ని బూడిద జేసినాడు. నానే వుండుంటే. . ."

ఏడుస్తున్న బద్రీ నారాయణ భుజం మీద తట్టేడు నాయుడు.

"సూద్రా. నారాయణ. జరిగి పోయింది మరిచి పోరా. దాని అవుసు మరి అంతేనాడి. ఏం జేత్తాం జెప్పు?"

"నిజమే నండి. . . దాని వాపుసు ఆ జెమ్మ అంతే రాసినాడు." అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళి పోయాడా రోజు.

ఆ రెండో రోజు సింహాచలం చెప్పిన విషయంతో గుండెలు బద్దలైనాయి.

"నువ్వుత్త సన్నాసివిరా బద్రీ. ఆ నాయుడు కొలువు మానీరా అన్నెస్సి ఎన్ని మార్లు సెప్పినా యినవు. ఆడు మంచోడు కాదోరేయ్. ఉత్తి ఎదవ కింద లెక్కమరి. అసలు నీ పెళ్ళాం సచ్చిందంటే దానికీ యిసేసం వుంద్రోయ్. ఆ పొద్దు మోట్రంటిం జను ఏసుకొని నువ్వు గింగ పట్నం కదిల్నావా? ఆ సాయంత్రం నాయుడు నీ యాడదాన్ని సెయ్యట్టుకుండు. అప్పుడది నాయుడిని ఓ వెంపకాయకూడా కొట్టిందని మా సూరకలు సెప్పింది మరి. అంతే. . . ఆ రాత్రి నీ ఇల్లు అగ్గిలో బూడిదైనాది."

చావు కబురు చల్లగా జెప్పి అక్కణ్ణించి జారుకున్నాడు సింహాచలం.

బద్రీ నారాయణలో ఒక్కసారిగా వేయి అగ్ని పర్వతాలు బ్రద్దలాయి. విసురుగా నాయుడు చావిడీ లోకి అడుగు పెట్టాడు. అంతే. . . విరిగిపోయిన కాలూ, వాతలు పడిన చేతులూ, వీపుతో చావు తప్పి బయట పడ్డాడా రోజు. కాస్త సరథ్యనంలోనూ బెంగలోనూ ఉన్నాడేమో ముందూ, వెనకా చూసుకోకుండా నాయుడిని ఎదిరించినందుకు ఫలితం అది. అప్పుడే తను నాయుడి సావు తలిస్తే, ఈ రోజు ఆడి సంతానం యిలాగ పెలరేక్క పోను.'

మళ్ళీ వర్తమానం లోకి వచ్చేశాడు బద్రీ నారాయణ. నాయుడు గొంతు చించుకుని అరుస్తున్నాడు.

"అసలు. ఆ యెండేశమ్మతో నీ కేట్రా సంబంధం? దాన్నెన కేసుకుని నేటి సద్ద నాగ అరుత్తున్నవు. మొగుడు సచ్చిందాంతో యివ్వారం వుండేటి?"

సూరీడు కళ్ళు అగ్ని గోళాలుగా మారి పోయాయా మాటలకు.

"ఆ. ఆ. నిజంగ సంబంధం వుంది నాయుడు గోరూ! అంతేగాని ఏదీ తెలీని మా బద్రి నాన పెళ్ళాం కాదు అగ్గంటుకు పోయి కాలిపోయి సచ్చి పోడానికి. అది యెండేశమ్మ. దానొంటి మాదిగ దాని పేయి పడితే సిన్నాయుడిగోరి సగతం కాలిన కటటి మరి."

ఆవేశంలో వూగిపోతూ అరుస్తాగాడు సూరీడు. సింగన్న కొడుకును సందరించబోయాడు. కానీ సూరీడు పూరుకోవటలేదు.

"ఆడెందు కూరు కుంటాద్రా!! ఆడు ఆ మొగుడు సచ్చిన యెండేశమ్మతో కత నడుపుతున్నాడు కత ... అందుకే అంత రోసం వచ్చేత్తన్నది."

పళ్ళికిలిస్తూ పలికాడు నాయుడు.

"ఆ ... నిజంగానే కత నడుపుతున్నా నండి. అంతెగాని మీ లాగ పెళ్ళాలే? మారీదోటి సేత కాదుండి. మా గొప్ప మారాజులు మీరు!?...

అదిగో ... ఆ గుళ్ళోని గాంధీ గోరి యిగ్రహాన్ని తవ్వేకదా ... ఏయించినారు. పేదోళ్ళని పేణంలాగ సూసుకుంటానని కవురుల్లా సెప్పినారు."

అంటూ దూరంగ కటకటాల మందిరంలోని గాంధీగారి విగ్రహాన్ని చూపించాడు సూరీడు.


సింగన్న కొడుకుని సుందరించాడు. ఆ తరవాత రెండు చేతులూ జోడించి నాయుడుతో అన్నాడు:

"నాయుడుగోరూ! మాం పేదోళ్ళం బాబూ! కులం తక్కువోళ్ళం. మా ఆడోల్లు నీ లేవోళ్ళు. అదే మా పెద్దోళ్ళు అయితే పెద్ద పెద్ద గుడ్డల పాటున గోపాలుంటయి బాబూ!! మా కేటి? ఎదవ బతుకులు. మిమ్మల్నిలాగ బతకనీండి దొరగోరూ!... పదండ్రా!"

సింగన్న విసురుగా కదిలాడు అక్కణ్ణుంచి.

అతని వెనకాలే సూరీడు కదిలాడు.

# అందమైన అమ్మాయె-నవ్వేదాకానే



బాల్యంలో గనక పిప్పి పళ్ళు వస్తే, పళ్ళన్నీ వంకరటింకరగా తయారవుతాయి—మీ చిరునవ్వు మరి యిక మటుమాయం ఎప్పటికీ. మీ పళ్ళకి మీరు బినాకా ఫ్లోరైడ్* రక్షణ యిస్తేనే తప్ప.

ప్రపంచమంతా చేసిన పరీక్షల వల్ల రుజువైంది—పిప్పి పళ్ళు రాకుండా నిరోధించే విధంగా పళ్ళను గట్టి పరచేది, టూత్ పేస్ట్‌లో గల ఫ్లోరైడ్ అనే పదార్థం మాత్రమే—పంటి ఎనామెల్‌తో యదార్థంగా కలిసి పనిచేసే పదార్థం యిదేనని. బినాకా ఫ్లోరైడ్‌లోని 'ఎక్కువ కాలం నిలిచే' ఫలితం, పిప్పి పళ్ళ ప్రభావాన్ని పెరగకుండా చేసే క్రిములను అరికట్టి బాధ కలిగించే పంటి డొల్లల్ని నిరోధిస్తుంది.

*అన్నిటికన్న అధిక ఫలితాన్నిచ్చే ఫ్లోరైడ్ కాంపౌండ్, సోడియం మోనోఫ్లోరోఫాస్ఫేట్ దీనిలో వుంది.




సిబా-గాయిగీ

గట్టి పళ్ళ కోసం, పిప్పి పళ్ళు రాకుండా నిరోధించటం కోసం—

# బినాకా ఫ్లోరైడ్

అగ్రశ్రేణికి చెందిన భారతదేశపు, ప్రథమాంగల మొట్టమొదటి ఫ్లోరైడ్ టూత్ పేస్ట్

U-BF 7/7 tel


నాయుడు ఒళ్ళంతా ముచ్చెమటలు పోసేసింది. కోట్లోని చుట్టను కసిగా నేలకేసి కొట్టి చరచరా అక్కడి నుంచి కదిలాడు. అతని వెనకాలే బారికోడ కవిటయ్య కదిలాడు.

తెల్లవారబోతోం దప్పుడే. రాంకోవిల పక్కనున్న గంగరావి చెట్టుమీద నుంచి పక్షులు కిలకిలారావాలు చేస్తూ గగనంలోకి పయనానికి సిద్ధమవుతున్నాయి. పూర్తిగా వెలుతురు రాలేదు.

ఆ సమయంలో కుంటుకుంటూ కటకటాల మందిరం మెట్ల దగ్గిరికి వచ్చి చుట్టూ చూశాడు బద్రీనారాయణ. పరిగెత్తుకొస్తూ కనిపించాడు సింహాచలం.

"రాత్రి సూరీడిని నాయుడు మనుసులు సావ సితకొట్టేశేరు. పాపం సూరీడు రెండు కాళ్ళూ యిరిగిపోనాయి."

అంతే!

బద్రీ నారాయణ తన చెవుల్నే తను నమ్మలేని విషయం. అది. సింహాచలం ముఖం ఎర్రగా జేవురించి ఉంది. బద్రీనారాయణవేపు చూస్తూ అన్నాడు.

"ఈ అన్నేయం సూత్తా వూరుకో కూడదురా బద్రీ! కదరా! కదలంరా! ... ఎంతకాలం వోర్సుకోవాల? ఆ వేల అన్నేయంగా ఈ బద్రీనారాయణ కాలు యిరిగిపోయింది. ఈ యేల ఆ సూరీడు రెండు కాళ్ళూ యిరిగిపోనాయి. రేపు మనందరి కాళ్ళూ, సేతులూ యిరగ్గొట్టి పారేత్తారు."

సింహాచలం మాటలకు చలించిపోయారు బద్రీ నారాయణ.

"అవున్రా! సివంచలం! ఇక నాబంలేదు. ఇక సూత్తా వూరుకో కూడదు. ఆ యేల ఆడు, ఈ యేల ఆడికొడుకు, రేపు ఆడి మనవడు, ఆ యెనకాల ఆడి మునుమనవడు ... యిలగ ఆడి రగతం మన రగతాన్ని తాగుతూ ఉన్నంతకాలం మనకి మంచి రోజులు రావు."

ఆయాస పడిపోతూ అటూ, యిటూ చూసాడు!

మందిరంలోని గాంధీ తాత విగ్రహం కనిపించింది.

ఆయన చేతిలో ఉంచిన 'కర్ర' కనిపించింది.

"ఇక నాబం నేదయ్యా తాతా!! నువు నేరిపించిన మంచితనమంతా వల్లకాట్లోకి 'వలస' ఎల్లిపోతాంది. గేమాలు గేమాలు యిలగ తగలడి నీతి, నాయం నేకుండా పోతన్నాయి. మరింక వోర్సుకునేది నేదు. మంచిగా వుంటే నీకు పట్టిన గతే మాకూనూ ...

ఆ యేల మా సేతుల్లో కర్రలుంటే పెమాదము న్జెప్పి లాగేసు కున్నవు. మమ్మల్ని ఏమీ సేతగాని ఎదవల్ని సేసేసి నోర్మూయ్య మన్నవు. ఇదిగో ... ఈ యేల సూడవయ్యా తండ్రీ !! ... నీ కళ్ళముందే ఎలాంటి గోరాలూ జరిగిపోతన్నయో జాగరత్తగ సూడు. దరమానికీ, నాయానికీ గోరీ కట్టేసి ఏల్తన్నారే ఎదవలు. నాబంనేదు... ఇంక, నీ కెందుకూ ఆ కర్ర! యిలగియ్యి..."

అంటూ ఉద్రేకం తారస్థాయికి చేరుకోగా తలుపులు తోసుకుని లోపలకు ప్రవేశించి, గాంధీ తాత చేతిలోని ఆ కర్రను విసురుగా లాగి కుంటు కుంటూ పరిగెత్తాడు నాయుడు లోగిలివేపు.

వాడి వెనకాలే కదిలింది వూరు వూరంతాను. ✱